మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

**మనం**
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
**ఉత్తరాంధ్ర జిల్లాలు**
శుక్రవారం | 23 | అక్టోబర్ | 2026 | పేజీలు : 09

# సుప్రీంకోర్టు ఆదేశాలు చదివావా ధర్మానా...? అసలు నీకు అర్థమయ్యాయా...?



- సుప్రీంకోర్టు ఆదేశాలను వక్రీకరించి ప్రభుత్వానికి చెంపదెబ్బ అంటూ తప్పుడు ప్రచారం
- 2021 స్థానిక ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదు
- నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌ను అక్రమంగా తొలగించిన చరిత్ర మీది కాదా..?
- ప్యాలెస్‌లో జగన్ రెడ్డి ఆదేశాలతోనే గొడ్డలి పార్టీ రౌడీమూకల అరాచకాలు
- ప్రజాక్షేత్రంలో తేల్చుకునే వాళ్లమే తప్ప.. అక్రమంగా అడ్డుకునే వాళ్లం కాదు
- గొడ్డలి పార్టీ గూండాగిరిని, ఫ్యాక్షన్ సంస్కృతిని ఉపేక్షించేది లేదు
- వైసీపీ నేత ధర్మాన ప్రసాదరావుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజం

**అమరావతి, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా చదివి అర్థం చేసుకోవడం రాని గొడ్డలి పార్టీ నాయకుల నుంచి సరైన విశ్లేషణ ఆశించడం మాదే తప్పని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్రలో తానే అత్యంత తెలివైనవాడినని తనకు తాను చెప్పుకునే ధర్మాన సుప్రీంకోర్టు ఆదేశాలు చదివావా? అవి నీకు అర్థమయ్యాయా? అని ప్రశ్నించారు. తుది జాబితా ప్రచురణను ఈ నెల 25 వరకు వాయిదా వేయాలని, నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారనే ఫిర్యాదులు అందితే సంబంధిత సాక్ష్యాధారాలు, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలతో సహా రాష్ట్ర ఎన్నికల కమిషన్ పరిశీలించాలని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. శాంతిభద్రతల సమస్య కారణంగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేకపోయారని నిర్ధారణ అయితే ఆ పట్టణ స్థానిక సంస్థల్లో మాత్రమే నామినేషన్ల గడువును పొడిగించాలని, ఆ పొడిగింపు కూడా నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి 48 గంటలు మాత్రమే ఉండాలని స్పష్టం చేసిందన్నారు. ఇంత స్పష్టంగా ఉన్న ఆదేశాలను వక్రీకరించి ప్రభుత్వానికి 'చెంపదెబ్బ' అంటూ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా పరిస్థితులు ఉన్నాయి కాబట్టే వైసీపీ అభ్యర్థులు టీడీపీ అభ్యర్థులతో సమానంగా నామినేషన్లు దాఖలు చేయగలిగారని, మేము ప్రజాక్షేత్రంలో

2వ పేజీలో

# ఎన్నికల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి





- పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలి
- ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికలు-2026 నిర్వహణకు సంబంధించి ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ కె. రమేష్, సంబంధిత జోనల్ కమిషనర్లు, జోనల్ ప్రత్యేక అధికారులు, ఇతర అధికారులతో కలిసి నార్త్ జోన్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూములు, జ్ఞాన నికేతన్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను

2వ పేజీలో

# అభ్యర్థుల ఎంపికపై తీవ్ర ఉత్కంఠ!

- వైఎస్సార్సీపీలో జడ్పీటీసీ అభ్యర్థి ఎవరనే దానిపై కొనసాగుతున్న కసరత్తు
- టీడీపీలో కొలిక్కిరాని ఎంపీపీ అభ్యర్థిత్వం.. సీనియారిటీనా? యువతకా?
- ప్రధాన పార్టీల అధికారిక ప్రకటనల కోసం ఎదురుచూపులు

**కవిటి, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల సమరం సమీపిస్తున్న వేళ కవిటి మండలంలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ తీవ్ర ఆసక్తిని రేపుతోంది. కీలకమైన ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలైన వైఎస్సార్సీపీ, టీడీపీలు పావులు కదుపుతున్నాయి. ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడంతో రెండు పార్టీల శిబిరాల్లోనూ అంతర్గత చర్చలు, సమావేశాలు ఊపందుకున్నాయి. వైఎస్సార్సీపీలో జడ్పీటీసీ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ నెలకొనగా, టీడీపీలో ఎంపీపీ పీఠాన్ని అధిష్టించే నాయకుడు ఎవరన్న చర్చ జోరుగా సాగుతోంది.

**వైఎస్సార్సీపీలో జడ్పీటీసీ అభ్యర్థిత్వంపై తీవ్ర కసరత్తు**

వైఎస్సార్సీపీ తరఫున ఎంపీపీ అభ్యర్థిగా కడియాల పద్మా ప్రకాష్ పేరు ఇప్పటికే దాదాపు ఖరారైనట్లు సమాచారం. అయితే, జడ్పీటీసీ అభ్యర్థి విషయంలో మాత్రం పార్టీ అధిష్ఠానం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఈ స్థానానికి కాయ భీమసేన్, రజినీకుమార్ పేర్లు ప్రముఖంగా పరిశీలనలో ఉన్నాయి. వీరిద్దరిలో ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశంపై పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. స్థానిక సామాజిక సమీకరణాలు, గెలుపు గుర్రాలు, మండల స్థాయి నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ పార్టీ నాయకత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. అధికారిక ప్రకటన వెలువడే వరకు ఈ సస్పెన్స్‌కు తెరపడేలా లేదు.

**టీడీపీలో ఎంపీపీ పీఠంపై సస్పెన్స్**

మరోవైపు టీడీపీలో జడ్పీటీసీ అభ్యర్థిగా పొందల కృష్ణారావు పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ ఎంపీపీ అభ్యర్థిత్వం ఇంకా కొలిక్కి రాలేదు. ఈ స్థానానికి సిపాన రాణి , పట్నాయకుని జయశ్రీ పేర్లు ప్రధానంగా తెరపైకి వచ్చాయి. దీంతో పార్టీ నాయకత్వం సీనియారిటీకి పెద్దపీట వేస్తుందా? లేక యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తుందా? అనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

## సుప్రీంకోర్టు ఆదేశాలు చదివావా ధర్నానా...? అసలు నీకు అర్థమయ్యాయా...?

**ఒకటి తరువాయి** తేల్చుకునే వాళ్లమే తప్ప అక్రమంగా అడ్డుకునే వాళ్లం కాదని స్పష్టం చేశారు. 2021 స్థానిక ఎన్నికల ప్రక్రియలో మీ దౌర్జన్యాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అభ్యర్థులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, ఫిర్యాదు చేసినా, కోర్టును ఆశ్రయించినా చంపేస్తారనే భయం కల్పించి, 80 శాతం స్థానిక సంస్థల్లో ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర మీది అని ఆరోపించారు. అదే మీ రప్పా రప్పా రాజ్యాంగం అంటూ ఎద్దేవా చేశారు. అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ని అక్రమంగా తొలగించిన తీరు, కోర్టు ద్వారా ఆయన తిరిగి నియమితులైన తర్వాత కూడా ఆయనపై చేసిన వ్యక్తిత్వ హననం ప్రజలు మరిచిపోలేదన్నారు. ఇలాంటి చరిత్ర ఉన్న మీ పార్టీ, మీ గొడ్డలి పార్టీ అధ్యక్షుడు రాజ్యాంగ సంస్థలు, ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థల పట్ల మీకున్న గౌరవమేమిటో మీ గత చరిత్రే చెబుతోందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ రెడ్డి ఇచ్చే ఆదేశాల మేరకే గొడ్డలి పార్టీ రౌడీమూకలు క్షేత్రస్థాయిలో బరితెగించి దౌర్జన్యాలకు పాల్పడుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉంటే తమ ఉనికికే ప్రమాదమని అల్లర్లు సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో గులకరాయి, కోడికత్తి నాటకాలతో సానుభూతి పొందేందుకు ప్రయత్నించినట్లే, ఇప్పుడు తామే అల్లర్లు సృష్టించి శాంతిభద్రతలు లేవంటూ సానుభూతి పొందాలనుకుంటున్నారని విమర్శించారు. కానీ ప్రజలు మీ నైజాన్ని ఇప్పటికే తెలుసుకున్నారని, ఇక మీ ఆటలు చెల్లవని హెచ్చరించారు. పుంగనూరులో ఎంపీ కాన్వాయ్‌లో మారణాయుధాలు, మద్యం బాటిళ్లు పెట్టుకుని ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టాలని చూసింది మీ గొడ్డలి పార్టీ కాదా అని సూటిగా ప్రశ్నించారు. ప్రజాక్షేత్రంలో ఘోర పరాజయం తప్పదని ముందే తెలిసిపోయి, కనీసం పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకక, ఇప్పుడు పోలీసులు అడ్డుకుంటున్నారని, ఎన్ఓసీలు ఇవ్వడం లేదని కుంటిసాకులు చెబుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. మాది ప్రజాస్వామ్యబద్ధమైన ప్రభుత్వం కాబట్టే రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా తన విధులు నిర్వర్తించగలుగుతోందన్నారు. ఎన్ఓసీల అవసరం లేదని స్పష్టం చేయడంతోపాటు, చిన్న ఫిర్యాదు అందినా పూర్తిస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చేంత స్వేచ్ఛగా ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు గొడ్డలి పార్టీ గూండాగిరికి, ఫ్యాక్షన్ సంస్కృతికి రాజకీయంగా సమాధి కట్టడం ఖాయమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాష్ట్రాన్ని అశాంతిపాలు చేయాలని చూసే గొడ్డలి పార్టీ మూకా నాయకుల్లో ఏ ఒక్కరినీ కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## గొర్లివానిపాలెం ఎంపీటీసీ జనసేన అభ్యర్థిగా బుగిడి రామ గోవింద రావు నామినేషన్ దాఖలు



**పరవాడ, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** పరవాడ మండలం గొర్లివానిపాలెం ఎంపీటీసీ స్థానానికి కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా బుగిడి రామ గోవింద రావు నామినేషన్ దాఖలు చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆశీస్సులతో అంగరంగ వైభవంగా సాగిన నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ. బోనంగి, గొర్లివానిపాలెం, పి. బోనంగి గ్రామాలతో కూడిన ఈ సెగ్మెంట్ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి స్థానిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మూడు గ్రామాల ప్రజలు తమ ఆశీస్సులు అందించాలని ఆయన కోరారు.

## ఎన్నికల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఒకటి తరువాయి**

పరిశీలించారు. అనంతరం గాజువాక జోన్‌లోని బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్, గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు.

**పంపిణీ కేంద్రాల్లో పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, రిసెప్షన్ కేంద్రం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఆహార ఏర్పాట్లను పక్కా ప్రణాళికతో చేపట్టాలని సూచించారు. స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ గదులు, స్ట్రాంగ్ రూములు, మూడు వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు), ఇతర పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం నుంచి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సజావుగా చేరుకునేలా రవాణా, మార్గదర్శక ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలు ఓటర్లకు అర్థమయ్యేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

**ఓటర్ల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు**

జ్ఞాన నికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ స్థలాభావం ఉన్నందున ఓటర్ల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత జోనల్ కమిషనర్ బి. రామును ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో పేరుకుపోయిన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను (సీ అండ్ డీ వేస్ట్) వెంటనే తొలగించాలని అదనపు కమిషనర్ కె. రమేష్‌కు సూచించారు.

**పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి**

అనంతరం గాజువాక జోన్‌లోని బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్ ప్రాంగణం, గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి, సంబంధిత సెక్టార్ అధికారులను ఏర్పాట్ల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసి ఉండాలని, కొన్ని చోట్ల పనులు ఇంకా ఆశించిన స్థాయిలో లేవని పేర్కొన్నారు. పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు.

**అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి**

పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్లతో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై, తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, పోలీసు సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ సమయంలో, పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్ఞానవేణి, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, రాయల్ బాబు, పద్మావతి, ఏసీపీ తిరుపతిరావు, సంబంధిత జోనల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం

**సింహాచలం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానానికి ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రెండు బొలేరో గూడ్స్ వాహనాలను విరాళంగా అందజేసింది. ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (జ+వీ) శ్రీ సుశీల్ కుమార్ సౌజన్యంతో సమకూరిన ఈ వాహనాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు సమక్షంలో దేవస్థానానికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వాహనాలకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన నిత్య సేవా కార్యకలాపాలు, సామగ్రి రవాణా అవసరాల నిమిత్తం ఈ ఎలక్ట్రికల్ వాహనాలను స్వామివారి సేవకు వినియోగించనున్నట్లు ఈవో తెలిపారు. అప్పన్న స్వామి వారి పట్ల భక్తిప్రపత్తులతో, సేవా దృక్పథంతో వాహనాలను సమర్పించిన ఎస్‌బీఐ యాజమాన్యానికి ఆలయ ఇఓ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇన్-ఛార్జ్ డిప్యూటీ ఇంజనీర్ రామరాజు, ఎస్‌బీఐ సింహాచలం బ్రాంచ్ మేనేజర్ తో పాటు ఇతర ఆలయ సిబ్బంది, బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి అభ్యర్థి కష్టపడి పని చేసి జీవీఎంసీపై కూటమి జెండా ఎగురవేయాలి : మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**- విశాఖలో జీవీఎంసీ కూటమి కార్పొరేట్ అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన మంత్రి డీఎస్ బీవీ స్వామి**



**విశాఖ, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం ప్రతి అభ్యర్థి కష్టపడి పని చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం విశాఖ డాల్ఫిన్ హోటల్ లో జీవీఎంసీ కూటమి కార్పొరేట్ అభ్యర్థులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరు, ప్రజలతో మమేకమవడం వంటి అంశాలపై అభ్యర్థులకు మంత్రి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. టిక్కెట్లు ఆశించి పొందలేని వారిని సమన్వయంతో కలుపుకొని పనిచేయాలన్నారు. వైసీపీ అభ్యర్థుల కంటే కూటమి అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తూ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. కూటమి రెండున్నరేళ్ల పాలనలోనే విశాఖ నగరానికి పెద్ద ఎత్తున కంపెనీలు, పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. వైసీపీ హయాంలో విశాఖ నగరంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, కూటమి పాలనలో నగరంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజలంతా కూటమి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి అభ్యర్థి కష్టపడి పని చేసి జీవీఎంసీపై కూటమి జెండా ఎగురవేయాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీ శ్రీ భరత్ , ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్ , జీవీఎంసీ ఎన్నికల పరిశీలకులు ఎంఏ షరీఫ్, కూటమి మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోల్ మల్లకంబ పోటీలకు పి.కె. వానిపాలెం విద్యార్థులు

**- జిల్లాస్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**

**కవిటి , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** కవిటి: క్రీడా రంగంలో ప్రతిభ చాటుతూ పి.కె. వానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోల్ మల్లకంబ ప్రదర్శనలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై భీమవరం వెళ్లనున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులుగా క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రస్థాయికి చేరుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీ ప్రకాష్, సీనియర్ ఉపాధ్యాయులు పి. పాపారావు, ఎం. రామకృష్ణ చౌదరి, వ్యాయామ ఉపాధ్యాయుడు బి. ఈశ్వరరావు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## చీడికాడ లో రెండవ రోజు 43 మంది నామినేషన్లు



**చీడికాడ , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** త్వరలో జరగనున్న ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో చీడికాడ మండలంలో రెండవ రోజు 43 మంది నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 21వ తేదీ నుండి నామినేషన్ల స్వీకరణ చేపట్టగా మొదటి రోజు టిడిపి అభ్యర్థులు రెండు నామినేషన్ దాఖలు చేయగా జనసేన నుండి ఒక నామినేషన్ దాఖలు అయ్యిందన్నారు. రెండవ రోజు టిడిపి మొదటిదారులు 18 మంది నామినేషన్లు దాఖలు చేయగా. వైసీపీ నుండి 22 మంది నామినేషన్ పత్రాలు అందజేశారు అన్నారు. జనసేన నుండి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారన్నాఆర్. మండలంలోని 13 స్థానాల నుండి ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉందన్నారు. రెండవ రోజు కూడా నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత

**విశాఖపట్నం , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నంలోని ఆరిలోవ హెల్త్ సిటీ బీఆర్టీఎస్ రోడ్డులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్కూటీని ఢీకొట్టిన బొలెరో వాహనం ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు తక్షణ సాయం అందించి హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. విశాఖపట్నం నుంచి బీఆర్టీఎస్ రోడ్డు మీదుగా పాయకరావుపేట వెళ్తుండగా ఘటనను గమనించిన మంత్రి అనిత, వెంటనే తన కాన్వాయ్ ని ఆపి గాయపడిన విద్యార్థులను స్వయంగా ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించడంతో పాటు, ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

## 2027 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో 26.5 శాతం వృద్ధితో రూ. 760 కోట్ల లాభం ప్రకటించిన ఐసీఐసీఐ లైఫ్

ICICI Life
INSURANCE

**విశాఖపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** 2026 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికానికి గాను ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాలను డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. 2027 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో రిటైల్ ప్రొటెక్షన్ సెగ్మెంట్ వార్షిక ప్రాతిపదికన 47.2 శాతం, యాన్యుటీ సెగ్మెంట్ 50.0 శాతం వృద్ధి చెందాయి. ఫలితంగా రిటైల్ సమ్ అష్యూర్డ్ వార్షిక ప్రాతిపదికన 34.9 శాతం పెరిగి రూ. 2.32 లక్షల కోట్లకు చేరింది. న్యూ బిజినెస్ ప్రీమియం వార్షికంగా 25.0 శాతం వృద్ధితో రూ. 11,821 కోట్లకు పెరిగింది. అలాగే న్యూ బిజినెస్ విలువ (వీఎన్‌బీ) 22.3 శాతం వృద్ధితో రూ. 1,283 కోట్లకు చేరింది. మార్జిన్ 26.0 శాతంగా ఉంది. పన్నుల అనంతరం లాభం (పీఏటీ) 26.5 శాతం పెరిగి రూ. 760 కోట్లకు పెరిగింది. “కస్టమర్ కేంద్రీకృత విధానాలకు ఐసీఐసీఐ లైఫ్ అత్యంత ప్రాధాన్యమిస్తుంది. రాబోయే రోజుల్లో కూడా ఇవే మాకు దిశా నిర్దేశం చేస్తాయి. భారత్‌లో బీమా విస్తృతి అంతగా లేని నేపథ్యంలో ప్రొటెక్షన్, యాన్యుటీ మా దీర్ఘకాలిక వ్యూహానికి కీలకంగా ఉంటాయి. వైవిధ్యమైన డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్, వినూత్నమైన మరియు కస్టమర్ అవసరాలకు అనుగుణమైన ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో, కస్టమర్ ఫస్ట్ సేల్స్ మరియు సర్వీస్ విధానాలు, పరిశ్రమలోనే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలు, పటిష్టమైన రిస్క్ మరియు క్యాపిటల్ కొలమానాల తోడ్పాటుతో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోగలిగే సామర్థ్యాలు మా సంస్థకు గణనీయంగా ఉన్నాయి. వ్యాపారం, లాభదాయకత, రిస్క్ మధ్య సమతౌల్యత పాటిస్తూ నిలకడగా వీఎన్‌బీ వృద్ధి సాధించేందుకు మేము కట్టుబడి ఉన్నాం” అని ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీవోవో) సిద్ధార్థ మిశ్రా తెలిపారు. 2027 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో కంపెనీ యొక్క క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 99.3 శాతంగా ఉంది. నాన్ ఇన్వెస్టిగేటెడ్ క్లెయిమ్‌లకు సంబంధించి టర్నరౌండ్ సమయం సగటున 1.1 రోజులుగా ఉంది. సమీక్షాకాలంలో కంపెనీ రూ. 2,627 కోట్ల డెత్ క్లెయిమ్‌లను పరిష్కరించగా, రూ. 8,634 కోట్ల మొత్తాన్ని మెచ్యూరిటీ, సర్వైవల్ బెనిఫిట్స్ కింద చెల్లించింది.కంపెనీ పేరు ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది. 20 కోట్లకు పైగా భారతీయుల కలలకు, ఆర్థిక భవిష్యత్తుకు భద్రత కల్పించే క్రమంలో కంపెనీ యొక్క 25 ఏళ్ల ప్రస్థానంలో ఇదొక కీలక మైలురాయి. కొత్త అధ్యాయం మొదలయ్యే క్రమంలో సంస్థ యొక్క ‘హర్ కల్ ఆసాన్’ నినాదానికి కస్టమర్ ఫస్ట్ సిద్ధాంతమే ప్రాతిపదికగా ఉండనుంది. 2027 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో కంపెనీ తమ సేవింగ్స్ పాలసీల్లో 54 శాతం పాలసీలను అదే రోజున జారీ చేసింది.

# 'మీఠీ దివాళీ' ప్రచారం కోసం గూంజ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న భీమ్ పేమెంట్స్ యాప్

**విశాఖపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** భారతదేశంలో స్వదేశీంగా అభివృద్ధి చేయబడిన చెల్లింపుల యాప్ అయిన భీమ్ పేమెంట్స్ యాప్, ఎన్పీసీఐ భీమ్ రూపొందించిన 'మీఠీ దివాళీ' ప్రచారం మూడవ ఎడిషన్‌తో పండుగ సంతోషాన్ని మరింత మందికి చేరవేస్తోంది. ఈ ప్రచారంలో భాగంగా, అక్టోబర్ 19 నుంచి నవంబర్ 8 వరకు యాప్ ద్వారా వినియోగదారులు చేసే ప్రతి ఏడవ లావాదేవీకి, విద్యాభ్యాసానికి తోడ్పాటు అవసరమైన పిల్లలకు పాఠశాల సామగ్రి కిట్‌లను అందించేందుకు భీమ్ పేమెంట్స్ యాప్ విరాళం అందిస్తుంది. ఈ ప్రచారం కోసం, విద్య, సమాజ అభివృద్ధి, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా




దీర్ఘకాలంగా మానవ గౌరవానికి ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్న సామాజిక, అభివృద్ధి సంస్థ అయిన గూంజ్‌తో భీమ్ యాప్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. రోజువారీ ఆర్థిక లావాదేవీల కోసం భీమ్ యాప్‌ను ఎంచుకోవడం ద్వారా, మరింత మంది పిల్లలకు అవసరమైన విద్యా సామగ్రిని అందించేందుకు చేపట్టిన ఈ ఉమ్మడి ప్రయత్నంలో భాగస్వాములు కావాలని వినియోగదారులను ప్రోత్సహించడం ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశ్యం. దీపావళి ఈ ఏడాది, ఆ పండుగ స్ఫూర్తిని తరగతి గదుల వరకు విస్తరించేందుకు భీమ్ యాప్ ముందడుగు వేసింది. పాఠశాల సామగ్రితో కూడిన ఒక కిట్ వంటి సాధారణ సహాయం కూడా అణగారిన వర్గాలకు చెందిన పిల్లల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకురాగలదు. డిజిటల్ చెల్లింపులను నిత్యజీవితంలో అంతర్భాగంగా మార్చడంతోపాటు, సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపే అవకాశాలను సృష్టించాలనే భీమ్ యాప్ నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోంది. అంతేకాకుండా, 'భారత్ కా అప్నా పేమెంట్స్ యాప్' అనే భావనను కూడా ఈ కార్యక్రమం మరింత బలపరుస్తోంది అని ఎన్పీసీఐ భీమ్ బిజినెస్ చీఫ్ గౌరవ్ కోచర్ తెలిపారు.

# పాఠశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమం దృశ్యం

**- పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన నమాజం - ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతా కీ సేవా కార్యక్రమం**

**కవిటి , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** కవిటి: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి. విష్ణుమూర్తి అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా కీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.దసరా సెలవుల సమయంలో కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు, చెత్త పేరుకుపోవడం వల్ల క్రిమికీటకాలు చేరి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థులు పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి, కళాశాలతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. పాపారావు, డి. అనసూయ, బి. అంజన, డి. రమేష్, డి. జనార్దన్‌రావుతో



పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కళాశాల ఆవరణలో శుభ్రతా కార్యక్రమం చేపట్టారు.

## దివాకర్ మద్దతు కోరిన కార్పొరేటర్ అభ్యర్థి సదానంద



**తగరపువలస, , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ రెండవ వార్డ్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి గరే సదానంద్ జీవీఎంసీ మూడో వార్డు జనసేన అధ్యక్షులు, 2 వ వార్డు నివాసి అక్రమాని దివాకర్ ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రానున్న జీవీఎంసీ ఎలక్షన్లో జీవీఎంసీ రెండో వార్డ్ లో జనసేన పార్టీ తరపున తనకు మద్దతు కోరడం జరిగింది. ఈ సందర్భంగా దివాకర్ తన పూర్తి మద్దతును యువకుడు కూటమి అభ్యర్థి గెరే సదానంద్ కు ప్రకటిస్తూ భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అభ్యర్థి సదానంద దివాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నాలుగు ఎంపీటీసీ స్థానాల్లో సీపీఎం అభ్యర్థుల పోటీ

**కూనవరం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** కూనవరం మండలంలోని నాలుగు ఎంపీటీసీ స్థానాల్లో సీపీఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు స్థానాలకు పార్టీ



అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దార్కూరు ఎంపీటీసీ స్థానం నుంచి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, టేకులబోరు-2 నుంచి జిల్లా కమిటీ సభ్యురాలు మడకం నాగమణి, చూచిరేవుల నుంచి నస్కూరి కామేశ్వరి, రేగులపాడు నుంచి గుండం బుచ్చమ్మ నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పోలవరం నిర్వాసితుల సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సీపీఎం అభ్యర్థులను ఎంపీటీసీ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, ఆవుల ఉపేంద్ర, మురళి, పాయం సత్యనారాయణ, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, శ్యామల కృష్ణ, తెల్లం తమ్మయ్య, బొగ్గా సుబ్బయ్య, బొగ్గా రామారావు, అమ్మాజీ, జయసుధ, బొగ్గా సుబ్బలక్ష్మి, బాబురావు, పొద్దయ్య, ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిటీలమ్ ఇండియాలో నూరు శాతం వాటా కొనుగోలు చేసిన క్రిస్టల్

**విశాఖపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** భారతదేశ వ్యాప్తంగాహో సమగ్ర ఫెసిలిటీ మేనేజ్‌మెంట్, సిబ్బంది నియామక పరిష్కారాలు, భద్రతా సేవలు, క్యాటరింగ్, వ్యర్థాల నిర్వహణ సేవలను అందిస్తున్న క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ (కేఐఎస్ఎల్),హో ఫ్రాన్స్ ప్రభుత్వ యాజమాన్యంలోని ఈడీఎఫ్ గ్రూప్‌కు చెందిన ప్రస్తుత వాటాదారుల నుంచి సిటీలమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సిటీలమ్ ఇండియా)లో 100 శాతం ఈక్విటీ వాటాను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఇందులో సిటీలమ్ ఎస్ఏఎస్, ఫ్రాన్స్ కూడా ఉంది. ఈ కొనుగోలుతో సిటీలమ్ ఇండియా, క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్‌కు పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా మారనుంది. ఈ కొనుగోలుతో సిటీ లైటింగ్, పట్టణ మౌలిక సదుపాయాల విభాగంలోకి క్రిస్టల్ ప్రవేశిస్తోంది. రానున్న మూడేళ్ల నుంచి నాలుగేళ్లలో ఈ కొత్త విభాగం ద్వారా ఏటా రూ.300 నుంచి 350 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మౌలిక సదుపాయాల సేవల విభాగం ద్వారా సమీకృత ఆదాయంలో 12-15 శాతం వాటా లభిస్తుందని అంచనా వేస్తోంది. ఈ కొనుగోలుపై క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ హోల్‌టైమ్ డైరెక్టర్ సంజయ్ దీఘే మాట్లాడుతూ "సిటీ లైటింగ్, పట్టణ మౌలిక సదుపాయాల సేవల విభాగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సిటీలమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను కొనుగోలు చేయడం ద్వారా మౌలిక సదుపాయాలకు అనుబంధంగా ఉన్న సేవల విభాగంలో క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యూహాత్మక ముందడుగు వేసిందన్నారు. సిటీలమ్ ఇండియా ప్రస్తుతంహో వీధి దీపాలు, నగరాల లైటింగ్ మౌలిక సదుపాయాల రూపకల్పన, ఇంజినీరింగ్, ఏర్పాటు, నిర్వహణ సేవలను అందిస్తోంది. ఈ కొనుగోలు ద్వారా సిటీలమ్ ఇండియాకు ఉన్న సాంకేతిక సామర్థ్యాలను, సమగ్ర సేవలు, సాంకేతిక నిర్వహణలో క్రిస్టల్‌కు ఉన్న కార్యకలాపాల బలంతో అనుసంధానించేందుకు వీలవుతుంది" అని తెలిపారు. ఈ కొనుగోలుపై సిటీలమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ బి. శివకుమార్ మాట్లాడుతూ.. "క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ కొనుగోలు సిటీలమ్ ఇండియా వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. ఇప్పుడు క్రిస్టల్ గ్రూప్‌లో భాగం కావడం ద్వారా ఈ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకుని విస్తరించుకునే అవకాశం లభిస్తోందన్నారు. క్రిస్టల్ బృందంతో కలిసి పనిచేస్తూ కంపెనీ దీర్ఘకాలిక వృద్ధి వ్యూహానికి తోడ్పడేందుకు ఎదురుచూస్తున్నాం. వేగంగా మారుతున్న సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత పరివర్తన కాలంలో అర్థవంతమైన ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కూడా ఈ కొనుగోలు అవకాశం కల్పిస్తోంది" అని పేర్కొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా కూటమి అభ్యర్థి పాయం వెంకయ్య



**– కూనవరం జడ్పీటీసీ అభ్యర్థిగా రంపచోడవరంలో నామినేషన్ దాఖలు**

**చింతూరు, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** కూనవరం జడ్పీటీసీ స్థానానికి బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల మద్దతుతో కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన పాయం వెంకయ్య గురువారం రంపచోడవరంలో నామినేషన్ దాఖలు చేశారు. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ వచ్చిన పాయం వెంకయ్యకు అన్ని వర్గాల ప్రజల ఆదరణ లభిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రజా సేవనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పాయం వెంకయ్య స్థానిక ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే వ్యక్తిగా గుర్తింపు పొందేందుకు కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి అంశాలు ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలకంగా నిలుస్తున్నాయి. కూనవరం ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం తన ప్రాధాన్యతలుగా ఆయన ముందుకు సాగుతున్నారు. జడ్పీటీసీగా అవకాశం కల్పిస్తే ప్రజల గొంతుకగా నిలిచి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తాననే విశ్వాసంతో ఎన్నికల బరిలో నిలిచారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల మద్దతుతో పోటీ చేస్తున్న పాయం వెంకయ్యకు కూటమి శ్రేణుల సహకారంతో పాటు ప్రజల ఆదరణ కూడా లభిస్తుందని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి, మరింత బాధ్యతతో ప్రజాసేవ కొనసాగిస్తాననే ధీమాతో ఆయన ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ప్రజల నమ్మకమే తన బలంగా, ప్రజాసేవే తన లక్ష్యంగా కూనవరం జడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించాలనే సంకల్పంతో పాయం వెంకయ్య ముందుకు సాగుతున్నారు.

# సిటీలమ్ ఇండియాలో నూరు శాతం వాటా కొనుగోలు చేసిన క్రిస్టల్

**విశాఖపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** భారతదేశ వ్యాప్తంగాహో సమగ్ర ఫెసిలిటీ మేనేజ్‌మెంట్, సిబ్బంది నియామక పరిష్కారాలు, భద్రతా సేవలు, క్యాటరింగ్, వ్యర్థాల నిర్వహణ సేవలను అందిస్తున్న క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ (కేఐఎస్ఎల్),హో ఫ్రాన్స్ ప్రభుత్వ యాజమాన్యంలోని ఈడీఎఫ్ గ్రూప్‌కు చెందిన ప్రస్తుత వాటాదారుల నుంచి సిటీలమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సిటీలమ్ ఇండియా)లో 100 శాతం ఈక్విటీ వాటాను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఇందులో సిటీలమ్ ఎస్ఏఎస్, ఫ్రాన్స్ కూడా ఉంది. ఈ కొనుగోలుతో సిటీలమ్ ఇండియా, క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్‌కు పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా మారనుంది. ఈ కొనుగోలుతో సిటీ లైటింగ్, పట్టణ మౌలిక సదుపాయాల విభాగంలోకి క్రిస్టల్ ప్రవేశిస్తోంది. రానున్న మూడేళ్ల నుంచి నాలుగేళ్లలో ఈ కొత్త విభాగం ద్వారా ఏటా రూ.300 నుంచి 350 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మౌలిక సదుపాయాల సేవల విభాగం ద్వారా సమీకృత ఆదాయంలో 12-15 శాతం వాటా లభిస్తుందని అంచనా వేస్తోంది. ఈ కొనుగోలుపై క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ హోల్‌టైమ్ డైరెక్టర్ సంజయ్ దీఘే మాట్లాడుతూ "సిటీ లైటింగ్, పట్టణ మౌలిక సదుపాయాల సేవల విభాగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సిటీలమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను కొనుగోలు చేయడం ద్వారా మౌలిక సదుపాయాలకు అనుబంధంగా ఉన్న సేవల విభాగంలో క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యూహాత్మక ముందడుగు వేసిందన్నారు. సిటీలమ్ ఇండియా



ప్రస్తుతంహో వీధి దీపాలు, నగరాల లైటింగ్ మౌలిక సదుపాయాల రూపకల్పన, ఇంజినీరింగ్, ఏర్పాటు, నిర్వహణ సేవలను అందిస్తోంది. ఈ కొనుగోలు ద్వారా సిటీలమ్ ఇండియాకు ఉన్న సాంకేతిక సామర్థ్యాలను, సమగ్ర సేవలు, సాంకేతిక నిర్వహణలో క్రిస్టల్‌కు ఉన్న కార్యకలాపాల బలంతో అనుసంధానించేందుకు వీలవుతుంది" అని తెలిపారు. ఈ కొనుగోలుపై సిటీలమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ బి. శివకుమార్ మాట్లాడుతూ.. "క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ కొనుగోలు సిటీలమ్ ఇండియా వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. ఇప్పుడు క్రిస్టల్ గ్రూప్‌లో భాగం కావడం ద్వారా ఈ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకుని విస్తరించుకునే అవకాశం లభిస్తోందన్నారు. క్రిస్టల్ బృందంతో కలిసి పనిచేస్తూ కంపెనీ దీర్ఘకాలిక వృద్ధి వ్యూహానికి తోడ్పడేందుకు ఎదురుచూస్తున్నాం. వేగంగా మారుతున్న సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత పరివర్తన కాలంలో అర్థవంతమైన ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కూడా ఈ కొనుగోలు అవకాశం కల్పిస్తోంది" అని పేర్కొన్నారు.

# రెండవ రోజు ఎంపిటిసి స్థానాలకు 15 నామినేషన్లు

**భీమునిపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి రెండవ రోజు గురువారం 15 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. రమేష్ నాయుడు తెలియచేసారు. పెద్ద నాగమయ్య పాలెం నుండి గరికిన పరశురామ్ (టిడిపి), గరికిన నాగమణి (టిడిపి), బొడ్డు రాజు (జనసేన), చిప్పాడ పంచాయతీ నుండి సరగడ భారత మాత (వైసిపీ), అన్నవరం నుండి మైలపల్లి రాము (టిడిపి), మూలకుద్దు నుండి కొయ్య చిట్టి రామకృష్ణ (జనసేన), దాకమర్రి పంచాయితీ నుండి అల్లు రమాదేవి (టిడిపి), టి. నగర పాలెం నుండి పొట్నూరు రాము, పొట్నూరు లక్ష్మణ, పూసర్ల రామారావు (టిడిపి), తాళ్లవలస నుండి బోణి ఈశ్వర కుమార్, బోణి ఆదిరాజు (టిడిపి), మజ్జి పేట నుండి మజ్జి గౌరి, మజ్జి సూర్యం (వైసిపీ), మజ్జివలస నుండి తుపాకుల ఆదిలక్ష్మి (వైసిపీ) నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు 3 నామినేషన్లు తో కలిపి రెండు రోజులకు మొత్తం 18 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

మండలం లో 12 ఎంపిటిసి స్థానాలకు అభ్యర్థులు పోటీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 9 ఎంపిటిసి స్థానాలకు మాత్రమే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇంకా మిగిలి ఉన్న అమనాం, సింగనబంధ, తాటితురు గ్రామాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. చివరి రోజు శుక్రవారం ఎక్కువగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉంది.


# రెండవ రోజు ఎంపిటిసి స్థానాలకు 15 నామినేషన్లు

**భీమునిపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి రెండవ రోజు గురువారం 15 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. రమేష్ నాయుడు తెలియచేసారు. పెద్ద నాగమయ్య పాలెం నుండి గరికిన పరశురామ్ (టిడిపి), గరికిన నాగమణి (టిడిపి), బొడ్డు రాజు (జనసేన), చిప్పాడ పంచాయతీ నుండి సరగడ భారత మాత (వైసిపీ), అన్నవరం నుండి మైలపల్లి రాము (టిడిపి), మూలకుద్దు నుండి కొయ్య చిట్టి రామకృష్ణ (జనసేన), దాకమర్రి పంచాయితీ నుండి అల్లు రమాదేవి (టిడిపి), టి. నగర పాలెం నుండి పొట్నూరు రాము, పొట్నూరు లక్ష్మణ, పూసర్ల రామారావు (టిడిపి), తాళ్లవలస నుండి బోణి ఈశ్వర కుమార్, బోణి ఆదిరాజు (టిడిపి), మజ్జి పేట నుండి మజ్జి గౌరి, మజ్జి సూర్యం (వైసిపీ), మజ్జివలస నుండి తుపాకుల ఆదిలక్ష్మి (వైసిపీ) నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు 3 నామినేషన్లు తో కలిపి రెండు రోజులకు మొత్తం 18 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మండలం లో 12 ఎంపిటిసి స్థానాలకు అభ్యర్థులు పోటీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 9 ఎంపిటిసి స్థానాలకు మాత్రమే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇంకా మిగిలి ఉన్న అమనాం, సింగనబంధ, తాటితురు గ్రామాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. చివరి రోజు శుక్రవారం ఎక్కువగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉంది.


# దేవరాపల్లిలో రెండో రోజు 51 నామినేషన్లు దాఖలు – ప్రశాంతంగా సాగిన ప్రక్రియ



**దేవరాపల్లి , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి మండలంలో ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రెండవ రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది.రెండవ రోజు మొత్తం 51 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ఎస్. మంజులవాణి తెలిపారు.ఇందులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి 31 మంది, టీడీపీ నుండి 19 మంది, ఇండిపెండెంట్ గా ఒకరు (రైవాడ నుండి జోగ జ్ఞానేశ్వరి)నామినేషన్లు దాఖలు చేశారని ఆమె తెలిపారు. అలాగే మొదట రోజు దాఖలైన12 నామినేషన్ లో కలిపి మొత్తం 63 అని తెలిపారు నామినేషన్ల స్వీకరణ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగిందని ఆర్వో పేర్కొన్నారు. నామినేషన్ల గడువు ముగిసే వరకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సేనాపతి సోమశేఖర్ గెలుపు ఖాయం : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు




**విశాఖపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** గురువారం పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని జీవీఎంసీ 115వ వార్డు నుండి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న సేనాపతి సోమశేఖర్ గెలుపు ఇప్పటికే ఖాయం అయిపోయిందని, మెజారిటీ కోసమే ప్రయత్నం చేయాలని ఆ పార్టీ విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ఆ వార్డులో సోమశేఖర్ కు మద్దతుగా ప్రచారం చేసిన ఎమ్మెల్యే రమేష్ బాబు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మాజీ వార్డు అధ్యక్షులు ముమ్మన వెంకటరమణ , ముమ్మన శ్రీరామ్మూర్తి మరియు కంపర అప్పారావు గారు వీరితోపాటు సుమారు 200 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారికి సాదర స్వాగతం పలికిన ఎమ్మెల్యే రమేష్ బాబు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకుడు, సమర్థుడు అయిన సోమశేఖర్ నాయకత్వంలో 115వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆయన అందించిన సేవలకు గాను వార్డు ప్రజలందరూ సోమశేఖర్ కు ప్రత్యక్షంగా మద్దతు పలుకుతున్నారని వివరించారు. అలాగే పార్టీలో చేరిన నాయకులు అందరితోనూ సమన్వయం చేసుకొని వార్డును అభివృద్ధి చేయాలని సోమశేఖర్ ను ఎమ్మెల్యే రమేష్ బాబు ఆదేశించారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేసి పెట్టాలని సూచించారు.

# సింహాచలంలో వైసీపీకి షాక్..టీడీపీలోకి ట్రస్టు బోర్డు మాజీ సభ్యురాలు

**విశాఖపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. సింహాచలం చాకిరేవు కొండకు చెందిన సింహాచలం ట్రస్టు బోర్డు మాజీ సభ్యురాలు సిరిపురపు ఆశారాణి, ఆమె భర్త కృష్ణ నేతృత్వంలో 100 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. వీరందరికీ పసుపు కండువాలు కప్పి గంటా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని వైసీపీపై ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టిన సీఎం చంద్రబాబు నాయకత్వం పట్ల ఆకర్షితులై వైసీపీ నుంచి పెద్దఎత్తున వలస వస్తున్నారని చెప్పారు. గడిచిన రెండేళ్లలో భీమిలి నియోజకవర్గంలో రూ. 2,900 కోట్లతో అభివృద్ధి ప్రాజెక్టులు పట్టా జరిగిందన్నారు. భీమిలి, మధురవాడ జోన్ లలో రూ. 400 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. 120 వార్డు టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి పీవీ నరసింహాన్ని గతం కంటే



ఎక్కువ మెజారిటీతో గెలిపించాలన్నారు. చాకిరేవు కొండ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భీమిలి పార్టీ ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు, మాజీ కార్పొరేటర్ పీవీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కు బయలుదేరిన టిడిపి ఎంపిటిసి

**లావేరు , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** బుడత వలస గ్రామానికి చెందిన ముళ్ళు అప్పల సూరమ్మ ఃశ్రీశీ సాయి గురువారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో కూటమి పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా పార్టీ తరఫున ఎంపిటిసిఅభ్యర్థిగా బలపరిచిన స్థానిక ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు ఇరువురికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

# మూడు పదవులకు టిడిపి నేత గరికిన కింగ్ రాజీనామా



**భీమునిపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** జీవిఎంసీ 5 వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు గరికిన కింగ్ తన మూడు పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా లేఖ ను విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు సి.హెచ్ వెంకట పట్టాభిరామ్ కు, భీమునిపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు కు పంపించారు. జీవిఎంసి 5 వ వార్డు మంగమారిపేట గ్రామంలో నివాసం ఉంటున్న తాను గత 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ, కె.నగరపాలెం గ్రామ పంచాయతీ సర్పంచి గా 18 సంవత్సరాలు ఏకగ్రీవం గా గెలిచి ప్రజలకు సేవ చేయ్యడం జరిగినదని, కాగా తన సేవలను అధిష్ఠానం గుర్తించి 5వ వార్డు ఇన్చార్జ్ గా, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యాక్షుడు గా మరియు శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఇచ్చిన మూడు పదవులకు రాజీనామా చేస్తున్నానని తెలియచేసారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఒక వ్యక్తి తనపై డబ్బులకు ఇతర పార్టీ కి అమ్ముడుపోయినట్లు తప్పుడు ఆరోపణలు ప్రచారం చేయడంతో మనస్థాపం చెంది మూడు పదవులకు రాజీనామా చేస్తున్నానని, ఇకపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే కోనసాగుతానని తెలియచేసారు.

# జెడ్.పి.టి.సి. నామినేషన్ కేంద్రం వద్ద భద్రత ఏర్పాట్లు



**విజయనగరం , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికల నిర్వహణలో భాగంగా అభ్యర్థుల నామినేషన్ వేసే జిల్లా పరిషత్ ఆఫీసు వద్ద భద్రత ఏర్పాట్లను విజయనగరం డిఎస్పీ లి లక్ష్మణ మూర్తి లి గురువారం పర్యవేక్షించారు. జిల్లా పరిషత్ ఆఫీసు వద్ద నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును పరిశీలించి, భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. అక్టోబరు 23 వరకు నామినేషన్స్ స్వీకరణ జరగనున్నందున, జిల్లా పరిషత్ కేంద్రం వద్ద నామినేషను ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగే విధంగా భద్రత చర్యలు చేపడుతున్నామని డిఎస్పీ లక్ష్మణ మూర్తి తెలిపారు. డిఎస్పీ వెంట విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణ రావు, వన్ టౌన్ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం..స్వామివారికి వెండి గిన్నెలు బహూకరణ





**సింహాచలం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారికి భక్తిశ్రద్ధలతో వెండి గిన్నెలను భక్తుడు బహూకరించారు. విశాఖపట్నం ప్రాంతానికి చెందిన దాత స్వామివారి సేవలో భాగంగా వెండి గిన్నెలను దేవస్థానానికి సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ దాత నుంచి వెండి గిన్నెలను స్వీకరించారు. దాతకు దేవస్థానం తరపున విరాళ స్వీకరణ రసీదును అందజేశారు.

# రాష్ట్రస్థాయి పోల్ మల్లకంబ పోటీలకు పి.కె. వానిపాలెం విద్యార్థులు




**వానిపాలెం,అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** క్రీడా రంగంలో ప్రతిభ చాటుతూ పి.కె. వానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోల్ మల్లకంబ ప్రదర్శనలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై భీమవరం వెళ్లనున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులుగా క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రస్థాయికి చేరుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీ ప్రకాష్, సీనియర్ ఉపాధ్యాయులు పి. పాపారావు, ఎం. రామకృష్ణ చౌదరి, వ్యాయామ ఉపాధ్యాయుడు బి. ఈశ్వరరావు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నాలుగు ఎంపీటీసీ స్థానాల్లో సీపీఎం అభ్యర్థుల పోటీ




**కూనవరం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** కూనవరం మండలంలోని నాలుగు ఎంపీటీసీ స్థానాల్లో సీపీఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు స్థానాలకు పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దార్కూరు ఎంపీటీసీ స్థానం నుంచి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, టేకులబోరు-2 నుంచి జిల్లా కమిటీ సభ్యురాలు మడకం నాగమణి, చూచిరేవుల నుంచి నస్కూరి కామేశ్వరి, రేగులపాడు నుంచి గుండం బుచ్చమ్మ నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పోలవరం నిర్వాసితుల సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సీపీఎం అభ్యర్థులను ఎంపీటీసీ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, ఆవుల ఉపేంద్ర, మురళి, పాయం సత్యనారాయణ, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, శ్యామల కృష్ణ, తెల్లం తమ్మయ్య, బొగ్గా సుబ్బయ్య, బొగ్గా రామారావు, అమ్మాజీ, జయసుధ, బొగ్గా సుబ్బలక్ష్మి, బాబురావు, పొద్దయ్య, ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారాధన కార్యక్రమంలో మహిళలు

- భక్తిశ్రద్ధలతో భవాని కలశజ్యోతి ఉత్సవం
- 250 మంది మహిళల జ్యోతులతో కుసుంపురంలో ఆధ్యాత్మిక శోభ




**క విటీ , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** భవాని మాత నామస్మరణతో కుసుంపురం గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మండలంలోని కుసుంపురం గ్రామంలో శ్రీ భవాని దీక్షపరుల ఆధ్వర్యంలో కలశజ్యోతి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మేళతాళాలు, బాజాభజంత్రీల నడుమ భవాని శరణు ఘోషతో సాగిన జ్యోతి తిరువీధులు భక్తులను ఆకట్టుకున్నాయి.శ్రీ భవాని సన్నిధానం నుంచి సుమారు 250 మంది మహిళలు జ్యోతులు చేతబూని భక్తి పారవశ్యంతో తిరువీధుల్లో పాల్గొన్నారు. అమ్మవారి నామస్మరణతో గ్రామ వీధులు మార్మోగగా, మహిళల జ్యోతుల వెలుగులతో పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అనంతరం భక్తులు ఊరేగింపుగా శ్రీ సింధూపురాణి ఆలయానికి చేరుకున్నారు.ఈ ఉత్సవంలో గ్రామస్తులు, పెద్దలు, యువత, మహిళలు, ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తి, సంప్రదాయం, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుక గ్రామంలో సందడి నింపింది.

# డ్రోన్ నిఘా నీడలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్లు




- జిల్లావ్యాప్తంగా నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్లతో పటిష్ఠ నిఘా
- నామినేషన్ల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను గురువారం రెండువ రోజు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లావ్యాప్తంగా నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ కేంద్రాల వద్ద పరిస్థితులను, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పోలీసు అధికారులు, సిబ్బందితో వైర్‌లెస్ ద్వారా సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# బాణసంచా పేలుడులో గాయపడిన చిన్నారులకు గంటా రవితేజ పరామర్శ



**భీమునిపట్నం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** దసరా ఉత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి 10.30 గంటల సమయంలో జీవిఎంసీ 2వ వార్డులో వలందపేటలో బాణసంచా పేలుడు ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు తీవ్రంగా గాయపడటంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ గురువారం ఆసుపత్రులను సందర్శించి, చికిత్స పొందుతున్న చిన్నారులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ప్రమాదంలో చిల్లా గౌతమ్ (8), చిల్లా సుశాంత్ (5), బాకి కార్తికేయ (5), సరగడ సన్ముఖ్ సాయి (10) గాయపడ్డారు. వీరికి అపోలో ఆసుపత్రి (అరిలోవ), ఎన్ఆర్ఐ ఆసుపత్రి (సంగివలస), అపూర్వ ఆసుపత్రి (సీతమ్మధార), ఆయుష్మాన్ ఆసుపత్రి (కేజీహెచ్ ఎదురుగా)ల్లో చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రులకు వెళ్లిన గంటా రవితేజ చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గాయపడిన చిన్నారులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇళ్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పెందుర్తి పోలీసుల రూట్ మార్చ్ - ప్రజలకు శాంతిభద్రతలపై అవగాహన






**విశాఖపట్నం , అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** రాబోయే పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మరియు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ గారు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బందితో కలిసి పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇప్పిలివానిపాలెం, నందవరపు పాలెం, చింతగట్ల, పెదగాడి గ్రామాల్లో రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రధాన వీధులు, రహదారుల గుండా పోలీసు బలగాలతో కవాతు నిర్వహిస్తూ, రాబోయే పంచాయతీ ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఇతరులపై ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, గొడవలు సృష్టించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా ఎన్నికల నియమావళికి విరుద్ధమైన ఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

**పెందుర్తి పోలీసుల విజ్ఞప్తి**

– ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించండి. – ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా మీ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి. – ఎన్నికల పేరుతో గొడవలు, ఘర్షణలు, తప్పుడు ప్రచారాలు మరియు శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడవద్దు. – సామాజిక మాధ్యమాల్లో ధృవీకరించని వార్తలు, వదంతులను ప్రచారం చేయవద్దు.

– చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేదా ఎన్నికలకు సంబంధించిన సమస్యలు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పెందుర్తి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన భద్రతా చర్యలు చేపడతారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. “మీ భద్రత కోసం... మీతోనే... మీ పెందుర్తి పోలీస్” పెందుర్తి పోలీస్ స్టేషు విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్

# ఎన్నికల కోలాహలం

## ఎంపీపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న కడియాల పద్మ




**కవిటి, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రమైన కవిటిలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసేందుకు రెండవ రోజు భారీ ఎత్తున తరలివచ్చారు. కూటమి, వైఎస్సార్సీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో ర్యాలీలుగా తరలిరావడంతో ప్రధాన వీధులన్నీ జనసంద్రంగా మారాయి. ఆయా పార్టీల జెండాలు, నినాదాలతో కవిటి పరిసర ప్రాంతాల్లో ఎన్నికల వాతావరణం కనిపించింది. అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ల పర్వం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం కలగకుండా స్థానిక ఎస్సై రవివర్మ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎస్సై స్వయంగా బందోబస్తును పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశారు. 2 వరోజు 52 ఎంపీటీసీ నామినేషన్లు ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజు గురు వారం (అక్టోబర్ 22) మొత్తం 52 నామినేషన్లు దాఖలైనట్లు మండల ప్రజా పరిషత్ రిటర్నింగ్ అధికారి సిహెచ్ చంద్రశేఖర రావు విడుదల చేసిన ప్రొఫార్మా–ఒ (ఏ ) నివేదిక వెల్లడించింది. మండలంలోని మొత్తం 22 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, రెండవ రోజు వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు

**ఇలా ఉన్నాయి:**

టీడీపీ: 17, వైఎస్సార్సీపీ: 31, జనసేన : 3, స్వతంత్ర అభ్యర్థి: 1, నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో చివరి రోజు మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది. నామినేషన్ల గడువు ముగిసే నాటికి పోటీ చేసే అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రానుంది ఇప్పటికీ వైసిపి ఎంపీపీ అభ్యర్థిగా కడియాల పద్మని ఖరారు చేశారు ఇంకా జడ్పిటిసి ఎవరు అనేది ఇంకా స్పష్టత ఇవ్వలేదు అలాగే టిడిపి జడ్పిటిసి అభ్యర్థిగా పొందల కృష్ణారావు నీ ప్రకటించినట్లు సమాచారం టిడిపి ఎంపీపీ జయ శ్రీ పట్నాయక్ ,రాణి సిపాన బరిలో ఉన్నట్టుగా సమాచారం .

## నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరితే చర్యలు తప్పవు!



**చింతూరు, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా కఠిన పోలీసు ఆంక్షలు అమలు చేస్తున్నట్లు పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం చింతూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్న నేపథ్యంలో ఎస్పీ కె. చక్రవర్తి నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, వారి మద్దతుదారులు గుంపులుగా గుమిగూడడాన్ని నిషేధించినట్లు స్పష్టం చేశారు.

**చఅభ్యర్థితో పాటు ఇద్దరికే అనుమతిచ**

నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు నిబంధనల ప్రకారం మరో ఇద్దరిని మాత్రమే (1ం2) అనుమతిస్తామని ఎస్పీ వెల్లడించారు. అభ్యర్థులు తమ నామినేషన్ల దాఖలు సమయాలను ముందుగానే స్థానిక పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. దీనివల్ల ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.

**పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించరాదు**

జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు చట్టంలోని రూల్ 30 అమల్లో ఉన్నందున పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, సభలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం కలిగించినా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్‌డీపీవో ఉదయపావని, సీఐ గోపాలకృష్ణ, ఎస్ఐ సంతోష్‌కుమార్, తహసీల్దార్ అర్జున్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్ దొర తదితరులు పాల్గొన్నారు.

